# తుదిలేఖ

**మా మామయ్య** దగ్గరనుండి ఇప్పటికి నాలుగైదు ఉత్తరాలొచ్చాయి. ప్రతిదాని లోనూ వస్తు తప్పకుండా వాళ్ల ఊరు రమ్మని. కాని ఎలా? చదువుతున్నది ఇంజనీరింగు. అందులోనూ ఆఖరి సంవత్సరం. కాని మామయ్య ఆదరణనూ, అభిమానాన్నీ నేను తోసివెయ్యలేను. నాన్నగారి మరణం తర్వాత నిస్సహాయస్థితిలో ఉన్న నాకు, అమ్మకు ధైర్యం చెప్పి, మమ్మల్ని ఆదుకుని, నా చదువుకయ్యే ఖర్చు అంతా భరిస్తున్న మామయ్య మాటను ఎలా కాదనడం?

ఇలా ఒక్కొక్క సంఘటనే వెదకసాగింది. ఇంతలో "పోస్ట్" అన్న కేకతో వెళ్లి తలుపు




తెరిచాను. మళ్ళీ మామయ్య దగ్గరనుంచే. వారం రోజుల్లో వస్తున్న కృష్ణాష్టమికి రాధికా నగర్‌లో గొప్ప ఉత్సవాలు జరుగుతాయట. కనువిందైన ఆ ఉత్సవాలు చూస్తూంటే, కన్నయ్య తన వేణుగాన రవళితో ప్రపంచాన్ని ఉర్రూతలూగిస్తున్నట్లుంటుందట. కృష్ణాష్టమి ముందురోజుకైనా రాకతప్పదని, బస్సు దగ్గర దిగేవేళకు బండి పంపుతానని వ్రాశాడు.

ఇక్కడ రాధికానగర్ గురించి కాస్త చెప్పక తప్పదు. నాలుగైదు గంటల రైలు ప్రయాణం బాగానే జరుగుతుంది. [illegible] బస్సు ప్రయాణం, [illegible] ప్రయాణంలాగానూ ఉంటుంది. [illegible] పాటు బండిమీద, గతుకుల్లో [illegible] ఒళ్ళు హూనమయిపోతుంది. [illegible]


జర్మెక్స్
ఏ చర్మవ్యాధికైనా


ఎగ్జిమా కురుపులు పొక్కులు
తామర సెగగడలు
పుండ్లు ఇంకా ఇతర చర్మవ్యాధులకు
లిటిల్స్ ఓరియంటల్ బామ్ & ఫార్మస్యూటికల్స్ లిమిటెడ్, మద్రాసు.




రత్నా ఆభరణములు ఒక్క ఇండియాలోనేగాక అమెరికా, ఇంగ్లాండ్, స్విట్జర్లాండు, ఆస్ట్రేలియా, మలయా, జర్మనీ మరియు ఫిజీదీవులు మొదలగు దేశములందు ఎక్కువగా వాడబడుచున్నవి

ప్రవేశపెట్టుచున్నాము
మా కొత్త ప్రాడక్టు
ఐటెక్స్
కుంకుమ పేస్టు
అన్నిచోట్లా లభించును



అరవింద్ లేబరెటరీస్
పో. బా. 1415 — మద్రాసు-17.

# తుది కోరిక

మామయ్యను నిరాశపరచదలుచుకోలేదు.

* * * *

'రేపు కృష్ణాష్టమి. ఈరోజు తప్పకుండా రాత్రికయినా రాధికాగఢ్ చేరుకోవాలి.' మనసులో చాలా ఉల్లాసంగా ఉంది. మధ్యాహ్నం ఒకటింబావయింది. రెండుగంటల అయిదు నిమిషాలకు గాని రైలు రాదు. ఊరికే కూర్చునేందుకు ఇబ్బందిగా ఉంది. ప్లాట్‌ఫారం మీద అటూ ఇటూ పచారు చేసి, మూడు సార్లు బాగ్ జిప్పు తెరిచి, మూసి, రకరకాలయిన అవస్థలు పడగా పదినిమిషాల ఆలస్యాన్ని వెంట వేసుకుని వచ్చింది బండి.

క్రితంరాత్రి, జరగబోయే ప్రయాణపు ఆలోచనలతో నిద్ర లేనందువల్ల కళ్ళు మండుతున్నాయి. కాస్త కన్ను మూద్దామంటే— ఊహూఁ! నిద్రరాందే! ఎన్నో ఆలోచనలు. మళ్ళీ విసుగు. మళ్ళీ ఆలోచనకు ప్రయత్నం. విసుగు దానంతట అదే.

రైలు ఆగింది. జనాన్ని తోసుకుంటూ నా బాగుతో ఇవతల పడ్డాను. బ్రిడ్జి దాటి వచ్చేసరికి అక్కడ కట్టిఉన్న బోర్డు కనిపించింది—సీతాపూర్ పోయే బస్సు ఇంక పది నిమిషాలలో వస్తుందని. టైము చూసుకున్నాను. అయిదుగంటల అయిదు నిమిషాలు. ఆలోగా కాస్త టీ తాగివచ్చాను. బస్సు రానే వచ్చింది.

బస్సుకోసం వచ్చిన జనాన్ని చూస్తుంటే సీటు దొరకదేమోనని భయంవేసింది. అయినా కాస్త నాగరికతను విడిచిపెట్టి బస్సులో దూరబడ్డాను. కండక్టరు టిక్కెట్టు ఇవ్వగానే పరీక్ష పాసయినంత సంతృప్తి వచ్చింది. బస్సు బయలుదేరింది. ఇటూ, అటూ కొండ వరసలు, చిన్నచిన్న సరస్సులు, చెట్లు, పచ్చని పొలాలు బస్సు కుదుపును తెలియనివ్వలేదు.

సీతాపూర్ చేరుకొనేవరకు అంతా నాకు తెలిసిన ప్రదేశమే. కాని అక్కడనుండి రాధికాగఢ్ చేరుకోవడమే కాస్త ప్రయాస. అయినా ఫరవాలేదు. మామయ్య బండి పంపుతాడుగా? బహుశః మామయ్య కూడా వస్తాడేమో? కొంపతీసి, ఒకవేళ రాకపోతే? మళ్ళీ ఆలోచన, విసుగు.

''సీతాపూర్.'' గట్టిగా కండక్టరు కేక. జనంతోపాటు నేనుకూడా దిగాను. బండికోసం చూస్తున్నాను. అక్కడ నాకోసం బండీకాని, మనిషికాని ఎవరూ లేరు. నాకు దారికూడా తెలియదే, ఎలాగా? అనుకుంటూ చుట్టూ కలయజూశాను. బస్‌స్టాండు నిర్జనమయి పోయింది. అక్కడ ఉన్న ఒకే ఒక టీ దుకాణం దగ్గరకు వెళ్ళి కప్పు టీ తాగి బండికోసం చూడటం ప్రారంభించాను. అప్పుడే సందె

మతం వైయక్తికమైనది. మత విశ్వాసాలు సహేతుకమైనవి కావచ్చు; కాకపోవచ్చు. ప్రాథమికావస్థ నుంచి మనిషి బయటపడలేదనడానికి దీని నొక కారణంగా చెప్పేవారూ ఉన్నారు. ఏమైనా మనిషిని ఉత్తేజపరచడంలో, జన్మ సాఫల్యమే చేకూరినదన్న తృప్తి కలగజేయడంలో వాటికి ఉన్న శక్తి హేతువాదానికి లేదు. మనిషి అంతమైనా అవి బ్రతికి ఉండగలవంటే ఆశ్చర్యంలేదు, మరి.

---

చీకట్లు అలుముకుంటున్నాయి. ఉన్న ఆశకాస్తా హరించగా లేచి నిలబడి పల్లంగా కిందకు పోతున్న కాలిబాటవెంబడి నడక సాగించాను.

చుట్టూ పొలాలు గుబురుగా పెరిగి ఉన్నాయేమో, నా ఎదురుగా ఉన్న దారితప్ప, చుట్టుపక్కల ఏమీ కనుపించటంలేదు. ఆ పక్కగా ఒక గొర్రెలమందా, చిన్న కుర్రాడూ కనిపించారు.

"రాధికాగఢ్ పోయే దారి ఎటో తెలుసా?" అని అడిగాను. వాడు చూపుడు వేలుతో కుడివైపుగా పోతున్న మరో సన్నని బాట చూపించాడు.

"ఇక్కడికి ఎంతదూరం ఉంటుంది?"

"మూడుమైళ్ళు. మీరురాధికాగఢ్ పోవాలా?" వాడి ఆశ్చర్యంతో కూడిన ప్రశ్న.

"ఆఁ. ఏం?"

"ఏమీలేదు. నేనూ అక్కడి వాడినే. చీకటి పడిందిగా? ఇక నేను పోను."

"ఏం? భయమా? పోనీ నేను సాయంగా ఉంటానుగా? రా."

"రాత్రల్లా ఈపొలంలోనే ఉంటాను. తెల్లారివాక బయలుదేరతాను."

"ఓహో! పొలానికి గొర్రెలను కాస్తారుగా, ఎరువుకోసం? అందుకా?"

"అంతేకాదు." వాడు ఏదో రహస్యం చెప్పబోయినట్లు కనిపించాడు. "అటు రాత్రేళ పోతే దయ్యాలుంటాయి. మనుషుల్ని పిలిచి పిప్పిచేసేస్తాయి. మా అయ్య నాతో మరీమరీ చెప్పాడు రావద్దని."

వాడి అమాయకత్వానికి నాలో నేనే నవ్వుకున్నాను. టైము చూసుకుంటే ఏడున్నర కావస్తోంది. ఇకనైనా వేగం హెచ్చించాలనుకున్నాను. వాడివైపు విసురుగా చూసి నడవబోయాను.

"బాబూ, అటు వెళ్ళకండి. రాత్రికి ఈడనే, అల్లదో టీ దుకాణంకాడే పండుకొని పెందరాళే లేచి పోవచ్చును."

"పల్లెప్రజ లెంత భయస్థులు!" పైకి అనేశాను.

వాడు పిస్సా పడలేదు, నవ్వనూ లేదు. ఏదో భీతితో నిండింది వాడి హృదయం.

"పరవాలేదు లే. నాకెప్పుడూ భయం వెయ్యదు" అంటూ నడిచాను.

ఆలోచిస్తూ నడుస్తున్నాను. మామయ్య ఇదివరకు, అంటే మూడు సంవత్సరాల క్రిందట సీలాపూర్‌లోనే ఉండేవాడు. ఆతరువాత తనకేదో వారసత్వపు ఆస్తి రాధికాగఢ్‌లో కలిసిందని వెళ్ళిపోయాడు. అప్పటినుండి మామయ్యను చూడనే లేదు.

అయినా మామయ్య బండి ఎందుకు పంపలేదో? బహుశః, ఇదివరకులాగానే నేను రానను కున్నాడేమో? అబ్బే! అయితే బండి పంపుతానని ఎందుకు వ్రాస్తాడూ? చూడక నడుస్తున్నాను. ఎనిమిదయింది.

అక్కడక్కడా చిన్న చిన్న డొంకలు, ఈత చెట్లు తప్ప మరి పైరులు కనుపించలేదు.

వాడు, ఆ గొర్రెలు కాసేవాడు ఎంత అమాయకుడు! దయ్యాలట! చుట్టూరా చూశాను. ఏమీ కనుపించలేదు. కొత్తగా పిరికితనం వస్తోందేమిటా అనుకుని ధైర్యంగా నడిచాను. అయినా నా మనస్సులో వాడు చెప్పిన మాటలే మెదులుతున్నాయి.

మా స్నేహితులందరిలోనూ నేనే ధైర్యవంతుణ్ణని మా వార్డెను చాలా పుంజీలసార్లు నన్ను పొగిడాడు. హాస్టలులో ఒకరోజు, రాత్రి ఒంటి గంటప్పుడు పారిపోతున్న దొంగను పట్టుకొన్నందుకు ఎందరు ప్రశంసించారు!

అంతవరకు సన్నగా పోతున్న రోడ్డుకు కొద్దిదూరంలో పక్కనుంచి మరో దారి వచ్చి కలిసింది. మెరుపులలో దారిమాత్రం సరిగానే కనిపిస్తోంది.

తల ఎత్తి పక్కదారివైపు చూశాను. ఎవరో శ్వేత వస్త్రధారిణి దూరంగా. మనసు కెవ్వుమంది. ఇంత రాత్రి అప్పుడు ఒంటరిగా ఆడదా! అమ్మో! ఆ గొర్రెల కాపరి మాట నిజం కాదుగదా? అంతలోనే ధైర్యం తెచ్చుకుని మెల్లిగా నడవడం ప్రారంభించాను. ఆకాశం పై ఎడతెగని మెరుపులు మెరుస్తున్నాయి.

ఆమెకూడా నేను నడుస్తున్న రోడు నే వచ్చి, నాకంటే వేగంగా వెళ్ళిపోతూంది. మా ఇద్దరిమధ్య దూరం ఇరవై గజా లుంటుందేమో.

వెన్నెల లేకపోయినా చీకటిలోనే ఆమెను మానవమాత్రురాలుగా గుర్తించాను. అయినా అనుమానం తీరలేదు. ఆమెను కలిసి ఎవరో తెలుసుకోవాలని నడక వడి హెచ్చించాను. ఫలితం శూన్యం. 'కొంపతీసి...' అనుకుంటూ పాదాలు పరిశీలనగా చూశాను. పెడ తిరిగి లేవు.

తలమీదనుండి మేలి ముసుగు. బహుశః జరీబట్టలేమో. ఎవరో రాజకుమారిలా ఉంది. ఈ పాడు బాటలో ఒంటరిగా, కాలి నడకన పోయే అవసరమేమై ఉంటుంది? అదీ ఇంత వేగంగా!

నన్ను చూసి భయపడి, నాకంటే వేగంగా పోతూండడంలేదు కదా! అలా అయితే పిలిస్తే... ఏమో! ఇంకా భయపడుతుందేమో! అయినా పిలిచి చూస్తాను. ఆగిందా, నేను దుష్టుణ్ణి కానని ధైర్యం చెప్పవచ్చు; లేదా ఆమెకు అలవాటయిన పద్ధతే.

"చూడండి."

నా గొంతు నాకే విచిత్రంగా ఉంది. ఏదో బలహీనమైన శక్తి సన్నావరించింది. ఆమె పరుగెత్తి పారిపోలేదు. కాస్త ఆగి తలమీది మేలి ముసుగును ఇంకా ముందుకు లాక్కుంది.

నాకు కాస్తంత ధైర్యం వచ్చింది. దగ్గరగా వెళ్ళాను. ఆమెను పరిశీలనగా చూడటం ప్రారంభించాను. కాళ్ళకు పసుపు, పారాణి, బంగారు పట్టీలు, పాదాలపై జీరాడుతున్న జరీ కుచ్చెళ్ళు ఆమె పసిడి చాయపై స్పష్టంగా కనిపిస్తున్నాయి. చేతిలో పూలసజ్జ. గులాబీల ఘుమఘుమలు.

"మీరే పిలిచారా?" ఆమె కంఠం వీణా నాదం. ఏదో అపూర్వమైన తేజస్సు.

రెండు నిమిషాలు ఉండి తేరుకొని "ఆఁ" అన్నాను. అంతటితో ఆమె నేనంటే భయపడడంలేదని, నాకంటే ధైర్యవంతురాలని తెలుసుకున్నాను.

"అలా ఆశ్చర్యంగా చూస్తున్నారేమిటి?"

'అబ్బే! ఏమీలేదు. నేను బస్సు దిగగానే ఎవళ్ళో గుంటలు రాధికాగఢ్ పోయే దారిలో దయ్యాలుంటా యనుకుంటుంటే విన్నాను. ఇంత రాత్రప్పుడు నిర్మానుష్యంగా ఉన్న దారిలో మిమ్మల్ని చూసి..."

"దయ్యా న్ననుకున్నారా?" పకపకా నవ్విందామె.

నా భయమంతా మటుమాయమై, ఆమెకు ఆ మాట అనడానికి అవకాశమిచ్చినందుకు సిగ్గుపడ్డాను.

"అబ్బే! నేనంటే భయపడవలసినవాణ్ణి కాదండి. సరే కాని, మీ రెవరో తెలుసుకోవచ్చునా?"

ఆమె గమనాన్ని తగ్గించి నడుస్తూనే చెబుతున్నది : "చూశారా? అల్లదిగో దూరాన కనిపిస్తున్న కోటలాటిదే మా ఇల్లు. నా పేరు..."

"చెప్పండి."

"కృష్ణప్రియ." ఆమె అనుమానంగా నావైపు చూసి, "మీరు కూడా కృష్ణుణ్ణి ద్వేషిస్తారా?" అని అడిగింది.

"అదేమిటలా అంటున్నారు? ఆ వాసుదేవుణ్ణి మనం, మానవ మాత్రులం ద్వేషించగలా?? మీరు చెప్పబోయే దేదో సూటిగా చెప్ప

ఇద్దరమూ మెల్లగానే నడుస్తున్నాము. ఆమెను చూస్తుంటే దివినుండి భువికి దిగి

ఎ. శ్యామలారాణి

వచ్చిన అప్సరలా ఉంది. నేనంతవరకు ఎప్పుడూ చూడనివాడిని, అప్రయత్నంగా చూశాను. పదిన్నర అయింది. నేను ఇంటికి త్వరగా చేరుకోవాలన్న ఉబలాటం కలగడంలేదు. ఈమె ఎవరు? ఎందుకిలా ఒంటరిగా వచ్చింది? ఇవే నన్ను వేధిస్తున్న ప్రశ్నలు.

ఆమె తళతళమెరిసిపోతూంది. ఆమె ఒంటిమీద ఉన్న నగలు ఆమె అందాన్ని ఇనుమడింపచేశాయి. అంతేకాదు. ఆమెలో ఏదో దివ్య తేజస్సు ప్రస్ఫుటం అవుతూంది. కాని ముఖంలో ఏదో విచారభావం, అశాంతిని తెలియజేస్తూంది.

"మా తలిదండ్రులది వీర శైవమతం. వారు విష్ణువుని పూజించరు. ఆ పేరైనా తలచరు. మా చిన్నాన్న మా నాన్నగారికంటే పట్టుదలగల మనిషి. బాగా డబ్బు ఉన్న జమిందారులేమో గ్రామస్థులందరిచేత వీరశైవ మతాన్ని అవలంబింపచేశారు. ఒక రోజున ఒక తాత కృష్ణ కీర్తన పాడుతుంటే నాన్న గారు వాడిని చావగొట్టించారు. కాని అతని కీర్తనలు నాలో చెరగని ముద్రవేశాయి. నాకు ఆరోజునుండి ఆ కృష్ణుని మీదే భక్తి ఎక్కువయింది. అలాగని, నేనెప్పుడూ పరమేశ్వరుని ద్వేషించలేదు."

వినడమే నావంతుగా ఆమె చెబుతున్నది.

"పన్నెండేండ్ల కిందట, సరిగా ఈరోజునే నాకు కృష్ణుడు ఎలా ఉంటాడో చూడాలని పించింది. కృష్ణుని ఆకారం తెలియజేసే ఒక చిత్రంకాని, శిల్పంగాని మా మహలులో ఏమూలా దొరకలేదు. నేను వెంటనే చిన్నాన్న దగ్గరకు వెళ్ళి కృష్ణుని పటం కొని ఇమ్మని మారాం చేశాను. చిన్నాన్న నన్ను చాలా ముద్దుగా చూసేవాడు. అయినా ఆరోజు 'చిన్న పిల్లవయినా పెద్ద బుద్ధులేమిటమ్మా? అలా అడగకూడదు. ఇదిగో, ఈ శంకరుని పటానికి నమస్కారం చెయ్యి' అన్నాడు. వెంటనే

# తుది కోరిక

నమస్కారం చేసి 'ఇప్పుడు కొనిస్తావా?' అని అడిగాను. ఆయనకు కోపం వచ్చింది.

"ఈలోగా నాన్నగారు కూడా వచ్చి దెబ్బలాడారు. నేను మాత్రం నాపట్టు వదల లేదు. అంతే. చిన్నాన్న చెయ్యి నా చెంపమీద చెళ్ళుమంది. నాన్నగారు ధుమధుమ లాడుతూ వెళ్ళిపోయారు. నాకు అప్పుడు ఏడేళ్ళ వయస్సు. నేనడిగినదానిలోని అపచారమేమో నాకు తెలియలేదు.

"ఆరాత్రంతా ఏడ్చిఏడ్చి నిద్రపోయాను. కలలో ఒక దివ్య తేజస్సు కనిపించింది. అప్రయత్నంగా చేతులు జోడించి కృష్ణుని నాకు ప్రసాదించమని వేడుకున్నాను. ఆ దివ్య తేజస్సువలన ఊరి పొలిమేరలో ఉన్న పాడు పడిన గుడిసెలో కృష్ణ విగ్రహం ఉందని నాకు తెలిసింది. ఆ రోజు ఉదయానే లేచి ఎవ్వరితో చెప్పకుండా వెళ్ళి వెదికాను. నా కల కల్ల కాదు. నిజమే."

ఆమె ఏదో ఆవేశంతో తన గాథ చెబుతున్నది. "ఊ" అనడం తప్ప నేను మాట్లాడ డానికి అవకాశమే లేదు.

"గుడిసెలో పాకెజి పెట్టెలో కిలుంపట్టిన ఒక బొమ్మ కనపడింది. దానిని పైకి తీశాను. ఆ బొమ్మ చేతిలో చిన్న వేణువు. అదేమో తెలియక, దానిని ఆశ్చర్యంతో తాకాను. అంతే. దానిలోనుండి మృదుమధురమైన గానం వెలువడింది. నన్ను నేనే మరిచి నాట్యం చేశాను. ఆ బొమ్మను నా హృదయానికి హత్తుకొని ఇంటికి పరుగు తీశాను."

నేను దీర్ఘంగా నిట్టూర్చి వినసాగాను. ఆమెమాత్రం మరేదో లోకంలో ఉన్నట్లు ఉంది. నేను అక్కడ లేకపోయినా ఆమె అలాగే చెప్పుకు పోతుందేమో!



పడవల రేవు

చిత్రం—కె. శేషగిరిరావు (విజయనగరం-1)

"కాని, అదేమి మాయో పొలిమేర దాటు దామంటే నా కాళ్ళు ముందుకు పడలేదు. నాకు భయం, ఆశ్చర్యం కలిగాయి. ఆ బొమ్మని పట్టుకుని అలాగే కూర్చుండిపోయాను. కండ్లు తెరిచేసరికి నాచేతిలోని బొమ్మ మాయమయింది. నాకు ఏడుపు వచ్చేసింది. ఎదురుగా చూద్దును కదా, నా కృష్ణుడి బొమ్మ చిన్నచిన్న అడుగు లతో మళ్ళీ ఆ గుడిసెలోకే వెళ్ళిపోతూంది. నాకు అర్థమయింది, నా కన్నయ్యకు ఆ స్థలం వదిలి రావడం ఇష్టంలేదని. 'నాన్న, చిన్నాన్న చూసి ఈ బొమ్మను పగలగొడితే? అమ్మో, ఇంకేమైనా ఉందా!' అనుకుని, ఆ బొమ్మని మళ్ళీ లోపల పెట్టేశాను. ఆరోజున నాలో ఏదో మధురానుభూతి కలిగింది. ఆరోజు లాగే ప్రతిరోజూ, నేను ఎవరి దృష్టిలోనూ లేని సమయంలో వెళ్ళి వస్తుండేదాన్ని. నా కన్నయ్య విగ్రహాన్ని శుభ్రంగా తోమి పట్టు వస్త్రాలు కట్టబెట్టి పూలతో రోజూ అలంకరించేదాన్ని." ఆమె కొద్దిగా ఆగింది.

'అయితే?' అన్నట్లు ఆమె ముఖంలోకి చూశాను. ఆమె నావైపు దృష్టి తిప్పనే లేదు. నేనే అడిగాను: "అవునుకాని, విష్ణు ద్వేషులైన మీ తలిదండ్రులు మీకు 'కృష్ణ ప్రియ' అని పేరెలా పెట్టారు?"

"అదా! అది వాళ్ళు పెట్టిన పేరు కాదు. నా కృష్ణుడు నన్ను పిలిచే పేరు."

ఆశ్చర్యపోయాను. అయితే ఈమె దేవతే అయి ఉండాలి. లేకపోతే మానవులకు దైవ సందర్శనం సాధ్యమా? ఆమెమీద నాకు ఎనలేని సద్భావం ఏర్పడింది. ఆమెను కలుసు కోవడం నా పూర్వ పుణ్యమే అనుకున్నాను.

ఆమె ఆకాశంవంక, చంద్రునివంక చూసి "అరె! నాకు చాలా ఆలస్యమయిపోతూంది. నేను వెళ్ళి నా కృష్ణుని పూజచేయాలి" అంది.

నాకు మరొక ప్రశ్న ఎదురయింది. 'ఇలా వెళ్ళుతుండగా వాళ్ళవాళ్ళు చూస్తే ఈమె గతి ఏమవుతుంది?' ఆలోచించలేకపోయాను. అదే ఆమెను సంకోచంగా అడిగాను.

"అది ఎప్పుడో జరిగింది. ఏడేళ్ళ వయసు నుంచి నెలరోజులకిందటి వరకు ఏ దినమూ నా అర్చనకు లోటు రాలేదు. కాని నెల రోజుల క్రిందట ఒకనాడు నేను నా కన్నయ్య దగ్గరనుండి వస్తుంటే, ఎదురుగా మా చిన్నాన్న గుర్రమ్మీద వస్తూ కని పించాడు. ఆయన పక్కన ఎవరో పెద్ద మనుష్యులు కూచున్నారు. మేలి ముసుగు ముఖంమీదకు లాగుకొని వడివడిగా ఇల్లు చేరుకున్నాను. నన్ను వాళ్ళు గమనించలేదను కున్నాను. కాని మరునాటినుండి ఎవరో ఒకరు నన్ను వదలకుండా ఉండేవారు. రాత్రి పూట నా గది తలుపులు తాళం వేసేవారు. ఎందుకిలా చేస్తున్నారని అడిగే ధైర్యంలేదు. అడిగితే ఇంకెన్ని కఠోర వాక్యాలు వినాలో!

చిన్నప్పుడు, నాన్నగారు ఇదివరకటి కంటే శ్రద్ధగా నన్ను చూస్తున్నారు. ఏదో కొత్తరకం ఆప్యాయం చూపిస్తున్నారు.

"కాని నా వేణుగోపాలుని మురళీరవం వినిపించలేదు. ఆ దివ్యదర్శనం కలగలేదు. 'నన్ను నా కృష్ణుడు ఇంకా పరీక్షిస్తున్నాడా? ఈ చెర ఎలా వదులుతుంది?' అనుకుంటుండగానే విన్ననే ఒక వార్త నా చెవిని పడింది. ఇన్నాళ్ళు నాకు చెప్పకపోవడం ఆశ్చర్యం."

"ఏమిటది?" ఆశ్చర్యంగా అడిగాను. నా మనసు ఏదో కీడు శంకించింది.

"రేపు నా వివాహంట. వివాహం కాగానే నేను ఈ ఊరువదిలి అత్తవారింటికి వెళ్ళిపోవాలిట."

"అది ప్రతిస్త్రీకి సహజమే కదా?"

"అసంభవం. ఈ పెండ్లిద్వారా నన్ను నా కృష్ణుని నుంచి వేరు చేయాలని చూస్తున్నారు. అందుకే ఇవాళ ధైర్యంచేసి వస్తున్నాను. నాకు దారి ఆ వేణుగోపాలుడే చూపిస్తాడు."

"మిమ్మల్ని మీవాళ్ళు ఈరోజు కనిపెట్టరని ఎలా అనుకుంటున్నారు?"

"మాలో రేపు వివాహమనగా ఈరోజు రుద్ర పూజ, కాళీబలులు జరుగుతాయి. ప్రతివారూ ఆ ఉత్సవంలో పాల్గొంటారు. ఆ కాళీమాతకు వేసే బలులలో నన్నుకూడా బలివేసేస్తే ఎంతో సంతోషం....."

ఆమె కళ్ళలో నీళ్ళు సుడులు తిరిగాయి. నాకు విపరీతమైన జాలివేసింది. 'ఈమెకు అన్యాయం జరగకూడదు, భగవాన్!'

"ఈరాత్రే నా తనువు అంతమయిపోతే నా కృష్ణునికి మరి పూజ జరగదు. మళ్ళీ ఈ పాడుపడిన గుడిసెలోనే పడి ఉండాలి!" అస్పష్టంగా అంటూంది.

"అలా వీలులేదు. మీ భక్తి తప్పక జయించి తీరుతుంది."

"లేదు. ఇదే నా ఆఖరిరోజు. నా ఇష్టదైవాన్ని పూజించి తరించే రోజు. రేపు మరి నాకు రాదు. రాకూడదు. మీరు దయచేసి మందిరంవరకు నాతో వచ్చి ఎవరూ రాకుండా చూస్తుంటారా? త్వరగా పూజ ముగించుకుంటాను."

నాలో ఏదో అజ్ఞాతంగా ఇమిడిఉన్న శక్తి నన్ను ధైర్యవంతుడుగా చేసింది. "తప్పకుండా మీరు పూజకు వెళ్ళండి. మానవమాత్రులెవరు మీ ఆరాధనకు ఆటంకం కలిగించినా ప్రాణాలతో పోనివ్వను."

ఇంతలోనే మందిరం సమీపానికి వచ్చేశాము. ఆమె తన మేలిముసుగు ఎత్తివేసింది. నుదుట కళ్యాణ తిలకం తీర్చి దిద్దిఉంది. ముఖంలో వేయి జ్యోత్స్నలు వెలుగుతున్నాయి.

ఆమె నావైపు కృతజ్ఞతాపూర్వకంగా చూసింది. గుడిసెలోకి అడుగు వేయబోయి మళ్ళీ నావైపు వచ్చింది. "నేను చనిపోతే నా కృష్ణుని అర్చన అనుదినం ఆగిపోకుండా చూస్తారు కదూ? లేకుంటే నాకు ఆత్మశాంతి లభించదు" అని, దీనంగా నాముఖంలోకి చూస్తూ లోపలికి వెళ్ళిపోయింది.

ఇవతల బండరాయి మీద నేను కూర్చున్నాను. టైము పన్నెండున్నర అయింది. లోపలనుంచి వేణుగానానికి సుమధురమైన గీతం జోడయింది. అందెల రవళులు, అగరు వత్తుల కమ్మని తావులు, గులాబీల పరిమళాలు నన్ను నేనే మరచేటట్లు చేశాయి. చేయెత్తి మనసారా మాధవుని ప్రార్థించాను. "దేవా! హరిహరులకు మధ్య భేదాలు సృష్టించి మతాల పేరిట ప్రమగి నాశనమవుతున్న మూఢ జనుల మూర్ఖత్వాన్ని, జడత్వాన్ని వదిలించి వారికి జ్ఞాన ప్రబోధం చెయ్యి" అని పలుమార్లు ఆక్రోశించాను.

నాకు ఏదో మత్తులో ఉన్నట్లుంది. అదే తలపు, అదే మురళీరవం, అదే మధురగీతి, గజ్జెల గలగల—నేనెపరినో తెలియలేదు.

పక్షుల కిలకిలారావాలతో మెలుకువ వచ్చింది. రాయి మీద ఉన్నవాడిని కిందపడి ఇంతసేపూ నిద్రపోతున్నానన్నమాట. పాపం! కాపలా ఉంటానని మాట ఇచ్చానే? ఆమె ఏమయిందో? లోపల నుంచి ఏ ధ్వనీ వినరాదేమి? గుడిసె దగ్గరగా వెళ్ళి లోపలికి తొంగి చూశాను. ఆమె లేదు. చుట్టుపక్కల అంతా వెదికాను. మళ్ళీ ధైర్యంగా గుడిసెలోకి నడిచాను. అందులో ఒక చెక్క పెట్టె మీద రెండడుగుల ఎత్తు ఇత్తడి కృష్ణ విగ్రహం, మెడలో వాడిన గులాబీదండ, పక్కన అగరు వత్తులు కాలిపోగా మిగిలిన పుల్లలు ఉన్నాయి. ఆమె ఏమయింది? ఆందోళన బయలు దేరింది.

సరే. ముందు మామయ్యగారి ఇంటికి వెళ్ళితే అన్ని సంగతులూ తెలుసుకొని వాళ్ళ ఇంటికి వెళ్లవచ్చునని ఊరివైపు నడిచాను. ఊరు చాలా చిన్నది. అందుచేత ఇల్లు కనుక్కోవడం పెద్ద కష్టంకాలేదు. అనుకున్నంత ఆనందంతో కాకపోయినా, తాత్కాలికంగా వచ్చిన ఆనందంతో ఇంట్లో అడుగు పెట్టాను.

మామయ్య మంచంమీద పడుకొని ఉన్నాడు. "నిరంజన్, వచ్చావా, నాయనా?" అంటూ ఆనందబాష్పాలు రాల్చాడు. సంగతి అడిగిన మీదట మామయ్యకు నాలుగు రోజులనుండి జ్వరం అని తెలిసింది.

"నిరంజన్, బండి పంపుదామనుకుంటే వీలులేకపోయింది. మొన్ననే గోవింద్ ముఖర్జీ బండి ఒకరోజు పంపమంటే పంపాను. వాళ్ళ దీపక్కనే చిన్న పల్లెలే. నిన్న బండి పంపించేస్తానన్నవాడు ఎందుచేతో పంపలేదు. మరేదయినా బండి తీసుకుని వద్దామంటే, నన్ను చూస్తున్నావుగా మరి? ఆఁ. అయితే ఎప్పుడు బయలుదేరావు? రాత్రి నిద్రలేదా, కళ్ళు ఎర్రగా ఉన్నాయి?"



వీధి కుళాయి

చిత్రం—రెడ్నంశెట్టి సూర్యారావు
(విజయనగరం-2)

ఆ ప్రశ్నలకు సమాధానం కంటే ముందు నాకొక సందేహం వచ్చింది.

"మామయ్యా, ఒకరిద్దరు మనుష్యులు నడవడానికి తప్ప దారిలేని చోటికి బండి పంపుతానని వ్రాశావేమిటి?" అన్నాను.

"ఏమిటీ, నువ్వు దగ్గర దారంట వచ్చావా? వరదేశ్వరీ, వీడికి ముందు దిష్టి తియ్యి" అని అత్తయ్యకు ఆజ్ఞాపించి, "బండివడిచే శుభ్రమైన రెండవ దోవ ఉంటే ఇటునుండి వచ్చావెందుకయ్యా? అయినా నీకు తెలియని పోదాయె!" అన్నాడు.

అత్తయ్య తన్ని నావైపు భయంగా చూసింది.

నాకేమో మామయ్య మాటలు వింటుంటే అగమ్యగోచరంగా ఉంది. నాకు మాట్లాడడానికి సందు ఇవ్వండే! "స్నానంచేసి, టీ తాగి పడుకో" అని ఆర్డరిచ్చి అటు తిరిగి పడుకున్నాడు.

కాని నా మనసులోని ఆందోళన చెప్పి తీరాలి. కృష్ణప్రియ ఏమయిందో అని భయంగా ఉంది.

"మామయ్యా, ఇక్కడ జమీందార్ల అమ్మాయి కృష్ణప్రియకు ఇవాళ వివాహం. ఊరి పెద్దవికదా, నువ్వు పోవా?" అని అడిగాను.

"కృష్ణప్రియా?" అత్యాశ్చర్యం కనబరిచాడు మామయ్య. నేను రాత్రి జరిగిన సంగతి విశదీకరించాను.

మామయ్యమాత్రం గుడ్లప్పగించి నావైపు చూస్తూనే ఉన్నాడు. మాటా లేదు, మంతి లేదు. నేనే కుదిపాను.

# తుది కోరిక

"నిరంజన్, అంత రాత్రప్పుడు అసలు నువ్వొక్కడివి ఆ దారంట ఎందుకొచ్చావు?" ఇది ఒకసారి అడిగిన ప్రశ్న.

"అవును కాని, వివాహానికి నీవు పోవా?" మళ్లీ వేసిన ప్రశ్న. "మామయ్యా, పాపం ఆ అసహాయురాలేమయిందో అని ఆందోళనగా ఉంది. ఈ రోజులలో కూడా వీరశైవులు విజృంభించారన్నమాట?" అన్నాను మొట్ట మొదటిసారిగా వాలో వేనే ఆశ్చర్యపోతూ.

మామయ్య నిశితంగా చూస్తూ చెప్పడం ప్రారంభించాడు. "నిరంజన్, ఇప్పుడువీరశైవులు లేరు. నీకు ఒక కథ చెబుతాను. విను. సరిగా ముప్పైఏళ్ల కిందటి సంగతి. చంద్రపురి జమీందార్లలాంటి వీరశైవులు అక్కడక్కడా మిగిలిపోయారు. వారు శివపూజా ధురంధరులు. విష్ణుద్వేషులు. అందులోనూ చంద్రపురి చిన్న జమీందారు రావణుని అపరావతారం. హిరణ్యకశిపునికి ప్రహ్లాదుడు పుట్టినట్లు ఆ కుటుంబంలో గిరిబాల జన్మించింది."

"ఆమె పేరు గిరిబాలా!" మళ్లీ నా ఆశ్చర్యం.

"అవును, నిరంజన్. 'కృష్ణప్రియ' అన్న పేరు నాకు తెలియదుగానీ, ఆమె నీకు చెప్పని సంగతులు నేను చాలా చెప్పగలను.

"పదకొండేండ్ల కిందట. మరుసటిరోజు కృష్ణాష్టమి. గిరిబాలకు పర్వదినం. కాని ఆరోజే ఆమె ఎదలో ఎనలేని వ్యాకులం. గిరిబాలను వధువుగా అలంకరించారు. కృష్ణాష్టమి నాడు ఆమె వివాహం. ఒక్క రోజు ముందుగా ఈ విషయం గిరిబాలకు తెలిసింది. అన్నాళ్ళు గిరిబాలను కట్టడిలో ఉంచిన జమీందార్లు గిరిబాల మరి ఎక్కడికీ వెళ్లదని నిర్ధారణ చేసుకొని రుద్రపూజ, కాళీ బలులు జరిగే చోటుకు పోయారు. నౌకరులందరూ తాగి తందనా లాడుతున్నారు. గిరిబాలకు సమయం దొరికింది. పూజా సామగ్రి అంతా తీసుకొని వెనక దోవగుండా శరవేగంతో ఈ మందిరం చేరుకొంది.

"రాత్రి పన్నెండు గంటల వేళకి రుద్రపూజలు ముగిశాయి. ఇక బలుల సందడి. పెండ్లివారు విడిదిలో నుండి బలుల సంబరం చూడడానికి వచ్చారు. చిన్న జమీందారుకి వెంటనే గిరిబాల సంగతి గుర్తు వచ్చింది. మహలంతా వెతికి, చివరికి ఒక గుర్రబ్బండి మీద ఊరి పొలిమేర చేరుకున్నాడు.

"గుడిసెలో గిరిబాల బాలకృష్ణునికి ఎదురుగా కళ్ళు మూసుకొని కూర్చుని ఉంది. చిన్న జమీందారుకి ఎక్కడలేని క్రోధం పుట్టుకువచ్చింది. 'ఇప్పుడు గిరిబాల చేస్తున్న పని చూస్తే పెండ్లివారు వెనుదిరిగిపోతారు. వారసలే పట్టుదలగల మనుషులు. ఆదీగాక చాలా రభస జరుగుతుంది' అనుకున్నాడు. గిరిబాలను సమీపించాడు. ఆమె కనులు విప్పలేదు. తలమీదనుండి జారిన మేలి ముసుగులోనుంచి కల్యాణ తిలకం కాంతి విరజిమ్ముతోంది.

" 'గిరిబాలా!' మేఘాలు గర్జించాయి.

" 'కాదు. నేను కృష్ణ....' అంతే. ఆమె మొలలోని బాకు గుండెలలో దూసుకొంది. రక్తం వెల్లువలై ప్రవహించింది. చిన్న జమీందారు విభ్రాంతుడయ్యాడు. ఆమె కృష్ణుని పాదాలముందు ఒరిగిపోయింది.

"ఆ దృశ్యం చూడలేక కళ్ళు మూసుకుని, కొంతసేపటికి తేరుకుని చూసిన జమీందారుకి రక్తస్రవంతిలో తళతళలాడుతున్న ఆమె మెడలోని మాంగల్యం కనుపించింది.

"అనాటికి అజ్ఞానాంధకారాన్ని వీడిన చిన్న జమీందారు ఆమె చరణాలపై శిరసు ఉంచాడు. తెల్లవారేసరికి పెళ్లికి పెట్టిన బాండు వాద్యాలతోనే ఆమెను పూలరథంపై రుద్రభూమికి తీసుకొనిపోయి దహన పరిచారు."

"అయితే ఆమె ..." నా కాళ్ళు వణకసాగాయి. గొంతు పూడిపోయింది.

"దయ్యమైపోయిందంటారు. రాత్రులు ఆ తోవవెంట ఎవరూ పోరు. ముఖ్యంగా కృష్ణాష్టమి ముందు రోజు ఆ చాయలకు వెళ్లడానికే భయం. దయ్యమంటే భయంకాదా మరి?"

"మామయ్యా!" నాకు ఏదో ఆవేశం వచ్చినట్లయింది. "మామయ్యా, ఆమె దయ్యం కాదు. దేవత. ఆమె ఆత్మఘోషను ఎవరూ అర్థం చేసుకోలేక దయ్యమనుకుంటున్నారు. అంతేకానీ, ఆమె ఆత్మశాంతికి ఎవరూ ప్రయత్నించలేదు." ఇలా అంటూ ఉండగానే ఆమె చెప్పినమాటలు నా చెవుల్లో గింగురుమన్నాయి—

'నేను చనిపోతే నా కృష్ణుని అర్చన అనుదినం ఆగిపోకుండా చూస్తారు కదూ? లేకపోతే నాకు ఆత్మశాంతి లభించదు.'

"మామయ్యా! చంద్రపురి, రాధికానగర్ పొలిమేరవద్ద గుడిసెలో ఉన్న భగవానునికి మందిరం కట్టించే ఏర్పాట్లు చెయ్యగలిగితే ఆదే ఆమెకు ఆత్మశాంతి."

"కావచ్చు, నిరంజన్! ఆమె తన మనోవాంఛ నెరవేరక తన సూక్ష్మ దేహంతో అలా అందరికీ కనుపిస్తూందేమో!"

"మామయ్యా, మరి ఈ సంఘటన జరిగి పదకొండు సంవత్సరాలయిందంటున్నావు కదా? ఆమె కోరిన కోర్కెను ఇన్నాళ్లవరకు ఎందుకు తీర్చలేదో!"

"భలేవాడివి, నిరంజన్! ఆమె చనిపోయినట్లు ఇక్కడ ప్రజలందరికీ తెలుసు కనక ఆమె కనబడగానే దయ్యమని హడలి పారిపోయేవారు. నువ్వు కాస్త ధైర్యవంతుడివి కాబట్టి, ఈ సంగతి నీకు తెలియనందువలన ఆమెతో సంభాషించావు. అందుచేత ఈ సంగతి జమీందార్లకు తెలియజేస్తే వారు తప్పక ఆమె కోరినట్లు చేస్తారు."

మామయ్య పలుకుబడి చేతనో, లేక పాప పరిహారార్థమో చంద్రపురి జమీందార్ల ఆధ్వర్యాన సుందరమైన మందిరనిర్మాణం ప్రారంభమయింది.

* * *

నాలుగు నెలల తర్వాత నేను మళ్ళీ రాధికానగర్ వెళ్ళాను. చంద్రపురి జమీందార్లు మందిర నిర్మాణం పూర్తి చేశారు. చంద్రపురి, రాధికానగర్ దోవన ఇప్పుడు జనం ధైర్యంగా తిరుగుతున్నారట.

ఆ రోజు ఏకాదశి. పుర ప్రముఖులు, జమీందార్లు మందిరాన్ని దర్శిస్తారు. నేనూ, మామయ్యా కూడా వెళ్ళాము, మంగళ తూర్యాలతో మందిరం చేరుకున్నాము. లోపల కృష్ణ, కృష్ణప్రియల విగ్రహాలు పక్కపక్కనే ప్రతిష్ఠించబడ్డాయి.

"రాధామాధవులు!" అందరూ ముక్త కంఠంతో పలికారు. ★



ముచ్చట్లు

చిత్రం—బి. గో. (కేకిపెట్టపాలెం)